సాక్షి
ఏలూరు

మంగళవారం : 3 : జూన్ : 2025



మెట్ట రైతులను ఆదుకోవాలి

గత ఆరు నెలలుగా సరైన గిట్టుబాటు ధర లేక మెట్ట రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గురునాథరావు అన్నారు. IIలో ▸



క్రికెట్ జట్ల ఎంపిక

అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్ల సెలెక్షన్స్ జరిగాయి. అండర్-15, 19 బాలికల జట్లు, అండర్-19 పురుషుల జట్లను ఎంపిక చేశారు. IIలో ▸



కలిసిరాని వేసవి

వేసవిలో జోరుగా సాగే తాటి ముంజెల వ్యాపారం ఈ ఏడాది అంతంత మాత్రంగానే ఉంది. కనీసం కూలి డబ్బులు కూడా రాలేదని వ్యాపారులు వాపోతున్నారు. IIలో ▸

అతివలకు అన్యాయం

నీకు 15 వేలు.. నీకు 15 వేలు.. నీకు 18 వేలంటూ గడపగడపకు ప్రస్తుత మంత్రి నిమ్మల ప్రచారం.. ఆడవాళ్లందరికీ ఉచిత బస్సు.. ద్వారకాతిరుమల, తిరుపతి, సింహాచలం ఇలా ఏ పుణ్యక్షేత్రమైనా ఉచితంగా వెళ్లి రావొచ్చు అంటూ కూటమి నాయకుల హామీలు.. అధికారంలోకి రాగానే ఇళ్ల నిర్మాణం చేపడతాం.. మహిళలను మహారాణులుగా తీర్చి దిద్దుతాం.. డ్వాక్రా సంఘాలకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకువస్తాం.. అంటూ గత ఎన్నికల సమయంలో లెక్కకు మించి హామీలిచ్చారు.. తీరా అధికారం చేపట్టిన తర్వాత మహిళా సంక్షేమాన్ని పక్కన పెట్టారు కూటమి నాయకులు.. గద్దెనెక్కి ఏడాది గడిచినా ఒక్క పథకాన్నీ అమలుచేయకపోగా.. కనీసం అమలుపై స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హం.



ఆడబిడ్డలకు ద్రోహం

- ప్రభుత్వం రాగానే ఆడబిడ్డ నిధి పథకం అమలుకు కూటమి హామీ
- 19 నుంచి 59 ఏళ్ల లోపు మహిళలకు నెలకు రూ.1,500
- జిల్లాలో అర్హులు సుమారు 6.71 లక్షల మంది
- పథకం అమలు ఊసెత్తని ప్రభుత్వం
- ఏడాది కాలానికి రూ.1,207 కోట్లు నష్టపోయిన జిల్లాలో మహిళలు
- ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తంతో మహిళలకు అండగా జగన్ సర్కారు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళా సాధికారత



చింతలపూడిలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ (ఫైల్)

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా డ్వాక్రా మహిళలతో మహిళా మార్టుల పేరుతో సూపర్ మార్కెట్లను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించారు. చింతలపూడి, జంగారెడ్డిగూడెంలో మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన మహిళా మార్టులు రోజూ రూ.లక్ష టర్నోవర్ సాధించగా కూటమి ప్రభుత్వ నిర్లక్ష్యంతో ప్రస్తుతం టర్నోవర్ రూ.40 వేలకు పడిపోయింది.

రికార్డు స్థాయిలో ఇళ్ల పట్టాలు

జిల్లాలో రికార్డు స్థాయిలో 1,16,431 మంది మహిళలకు ఇళ్ల పట్టాలు అందించి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించారు. 98 వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం ద్వారా ప్రతి మహిళకు సగటున రూ.15 లక్షలకుపైగా వ్యక్తిగత ఆస్తిని సమకూర్చారు.

సాక్షి గ్రాండ్ రిపోర్ట్

సాక్షి ప్రతినిధి, ఏలూరు: కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా 18–59 ఏళ్ల మహిళలందరికీ నెలకు రూ.1,500, తల్లికి వందనం, డ్వాక్రా రుణాల పరిమితి రెట్టింపు, ఉచిత బస్సు ఇలా అడ్డగోలు హామీలిచ్చింది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలతో పాటు పలు సంక్షేమ పథకాలు మహిళల పేరుతో అమలు చేయగా.. ప్రస్తుత కూటమి సర్కారు ఏడాది గడిచినా ఒక్క హామీ అమలుచేయకపోవడంతో ప్రజాగ్రహం కట్టలు తెంచుకుంది. ఇప్పటికే ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ఎప్పుడిస్తారంటూ నిరసనలు, ఆందోళనలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోని పరిస్థితి.

'ఆడబిడ్డ'కు అన్యాయం : జిల్లాలో 19–59 ఏళ్ల వయసున్న మహిళలు 6,71,033 మంది ఉన్నారు. వీరందరికీ నెలకు రూ.1,500 చొప్పున కూటమి హామీ మేరకు ఆడబిడ్డ నిధి పేరుతో సాయం అందించాల్సి ఉంది. మొదటి ఏడాది ఈ పథకం మేరకు జిల్లాలో మహిళలకు రూ.1,207.80 కోట్లు అందించాల్సి ఉంది. అయితే పథకాన్ని అమలు చేయకపోవడంతో ఈ మొత్తాన్ని మహిళలు నష్టపోయారు. ఇక ఉచిత బస్సు విషయంలోనూ కూటమి ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. పథకం అమలుపై స్పష్టత లేదు. జిల్లాలో 305 ఆర్టీసీ సర్వీసుల్లో ఉచిత బస్సు పథకం త్వరలో అమలులోకి తెస్తామని పదేపదే ప్రకటిస్తూ ఏడాది గడిపేశారు.

తల్లికి పంగనామం : తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది చదువుకునే పిల్లలుంటే అందరికీ రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు కూటమి నాయకులు ఊదరగొట్టారు. తీరా అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఈ ఊసేలేదు. దీంతో మొదటి సంవత్సరంలో జిల్లాలో ఉన్న 2,91,858 మంది విద్యార్థులు, 31,445 మంది ఇంటర్ విద్యార్థులు రూ.486.96 కోట్ల మేర నష్టపోయారు. గత ప్రభుత్వ హయాంలో జిల్లాలో 1,78,214 మంది తల్లుల ఖాతాల్లో మొత్తంగా రూ.1,069.30 కోట్లను మాజీ సీఎం జగన్ జమ చేయించారు.

గత ప్రభుత్వంలో మహిళలకు పథకాల లబ్ధి

- జిల్లాలో 30,917 స్వయం సహాయక సంఘాలకు రూ.7,002 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు అందించారు.
- వైఎస్సార్ చేయూత కింద 1,16,491 మందికి రూ.561.53 కోట్ల లబ్ధి చేకూర్చారు.
- వైఎస్సార్ కాపు నేస్తం ద్వారా 19,868 మందికి రూ.119.21 కోట్లు జమ చేశారు.
- వైఎస్సార్ ఆసరా ద్వారా 35,745 గ్రూపుల్లోని 3,55,315 మంది మహిళలకు రూ.1,305.05 కోట్ల రుణమాఫీ చేశారు.
- వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 43,765 స్వయం సహాయ సంఘాలకు రూ.221.99 కోట్ల లబ్ధి చేకూర్చారు.
- స్త్రీ నిధి రుణాల కింద 9814 గ్రూపుల్లో 39,255 మంది మహిళలకు రూ.546.53 కోట్లు అందించారు.
- వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద అగ్రవర్ణాల్లోని పేదలకు మూడు విడతల్లో రూ.45 వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు.

ఏడాదైనా ఒక్క పథకం లేదు



సార్వత్రిక ఎన్నికలకు ముందు కూటమి నాయకులు మహిళలను ఆకట్టుకునేలా పలు హామీలిచ్చారు. తల్లికి వందనం, ఉచిత బస్సు, గ్యాస్, ఆడబిడ్డ నిధి ఇస్తామన్నారు. అధికారం చేపట్టి ఏడాది గడిచినా మహిళలకు ఒక్క పథకం కూడా అమలు చేయలేదు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఏడాదిలోపే మాజీ సీఎం జగన్ అమలు చేసి చూపించారు.

– కనమతరెడ్డి చందీప్రియ, నియోజకవర్గ మహిళా విభాగ అధ్యక్షురాలు, చింతలపూడి

కాపులను దగా చేశారు



కాపు నేస్తం పేరిట గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాపులందరినీ ఆదుకున్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. మహిళల అభ్యున్నతితోనే సమాజం బాగుంటుందని భావించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసింది. మహిళా సాధికారతకు కృషి చేసింది. కూటమి ప్రభుత్వం పలు హామీలిచ్చి ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేస్తోంది.

– అప్పన పద్మావతి, వైస్ ఎంపీపీ, పెదపాడు మండలం

న్యూస్‌రీల్

ఇళ్ల స్థలాల కోసం ధర్నా



ఏలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

ఏలూరు (టూటౌన్): ప్రభుత్వం హామీ మేరకు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు స్థలం ఇచ్చి, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలంటూ బీకేఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఏలూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలంటూ నినదించారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పి.కిషోర్, బీకేఎంయూ కార్యదర్శి పాట్టేలు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల వినూత్న నిరసన



మోకాళ్లపై నిలిచి నినాదాలు చేస్తున్న రైతులు

భీమడోలు: కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలని, భూయాజమాని సంతకంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం భీమడోలు తహసీల్దార్ కార్యాలయం వద్ద కౌలు రైతులు ధర్నా చేశారు. మండుటెండలో మోకాళ్లపై నిలిచి నిరసన తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా కన్వీనర్ వెజ్జు శ్రీరామచంద్రమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హామీలను అమలు చేయాలన్నారు. అనంతరం ఎంపీడీఓ సీహెచ్ పద్మావతిదేవి, ఏఓ ఎస్‌పీవీ ఉషారాణికి వినతిపత్రం అందించారు.

ఆయిల్‌పామ్ రైతుల ఆక్రోశం



ఎం.నాగులపల్లిలో ఆందోళన

ద్వారకాతిరుమల: కేంద్ర ప్రభుత్వం పామాయిల్ దిగుమతి సుంకాన్ని తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఎం.నాగులపల్లిలో ఆయిల్‌పామ్ గెలల కాటా వద్ద ఆయిల్‌పామ్ రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయిల్‌పామ్‌కు గిట్టుబాటు ధర కల్పించాలని, ఫ్యాక్టరీ యాజమాన్యాలు గెలల ఏరివేతను ఆపాలంటూ నినాదాలు చేశారు. సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు, మండల అధ్యక్షుడు బోయపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొగాకు రైతుల ఆందోళన



జంగారెడ్డిగూడెంలో ధర్నా చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: వర్జీనియా పొగాకుకి కిలోకి రూ.450 గిట్టుబాటు ధర ఇవ్వాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మల సురేష్ డిమాండ్ చేశారు. పొగాకుకి గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పొగాకు కంపెనీలు కుమ్మక్కై రైతులకు అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. పొగాకును రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకుడు కారం రాఘవ, న్యాయవాది, రైతు యు.ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

5న ఐటీఐ కౌన్సెలింగ్

ఏలూరు (టూటౌన్): 2025–26కి సంబంధించి ఐటీఐ ప్రవేశాలకు ఈనెల 5న ఏలూరులో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు ఏలూరు సత్రంపాడు ఐటీఐ ప్రిన్సిపాల్ పి.రజిత సోమవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 5 ప్రభుత్వ ఐటీఐల్లో 804, 14 ప్రైవేట్ ఐటీఐల్లో 1,672 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు

ఏలూరు(మెట్రో): జిల్లాలో జూలై 31 నాటికి 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా తొలి విడతలో 70 యూనిట్లు గుర్తించినట్టు కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం ఏలూరు కలెక్టరేట్‌లో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్‌తో కలిసి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఔత్సాహికులు, రైతు లతో ఆమె సమావేశం నిర్వహించారు. వ్యవసాయం 8, పశుసంవర్ధ శాఖ 8, మత్స్య శాఖ 16, హార్టికల్చర్ 12, డీఆర్‌డీఏ 26 మొత్తం 70 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 20నాటికి ప్రాజెక్టు రిపోర్టులు పూర్తిస్థాయిలో రుణాల మంజూరు కోసం బ్యాంకులకు పంపాలని, జూలై 5 నాటికి రుణాల మంజూరు కార్యక్రమాలు పూర్తి చేయాలన్నారు.

యోగాలో భాగస్వాములు కండి

యోగా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈనెల 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలు చేపడతున్నామన్నారు.

ఉపాధి వేతనాల కోసం గళం



నూజివీడులో ధర్నా చేస్తున్న దృశ్యం

నూజివీడు: ఉపాధి హామీ పథకం కూలీలకు 8 వారాలుగా పెండింగ్‌లో ఉన్న కూలి డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కిరిపాటి ఆనంద్ డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు వేతనాలు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే వేతనాలు విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు కర్రి రామకృష్ణ, సీపీఐ నాయకులు నిమ్మగడ్డ నరసింహా తదితరులు పాల్గొన్నారు.

అర్జీలపై సత్వర చర్యలు

కలెక్టర్ వెట్రిసెల్వి



చింతలపూడిలో పీజీఆర్‌ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

చింతలపూడి: ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్‌ఎస్)లో అందిన అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. సోమవారం చింతలపూడి తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్‌తో కలిసి ఆమె పీజీఆర్‌ఎస్‌లో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలపై అధికారులు ప్రత్యేక చూపాలన్నారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ మాట్లాడుతూ 312 అర్జీలు వచ్చాయని, రెవెన్యూ, పెన్షన్లు, రీసర్వే, అసైన్డ్ భూములు, వైద్యారోగ్యం, ఇరిగేషన్ సంబంధిత అంశాలపై ఫిర్యాదులు ఉన్నాయన్నారు.

అర్జీల్లో కొన్ని..

- టి.నర్సాపురానికి చెందిన పసుమర్తి రాము చింతలపూడి–టి.నర్సాపురం ఆర్అండ్‌బీ రోడ్డు అధ్వానంగా ఉందని, మరమ్మతులు చేయాలని వినతిపత్రం అందించారు.
- చింతలపూడి మండలం ప్రగడవరానికి చెందిన ఎస్.చరణ్ మోహన్ రెడ్డి తనకు 60 శాతం అంగవైకల్యం ఉందని, పెన్షన్ ఇప్పించాలని అర్జీ అందించారు.
- చింతలపూడికి చెందిన బి.రమణ గ్రామంలోని ఇళ్ల కాలనీలోని రోడ్ల సమస్యను పరిష్కరించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.
- లింగపాలెం మండలం ధర్మాజీగూడేనికి చెందిన కె.ఇస్సాకు తమ గ్రామ సర్వే నం.260.2లో తనకు 0.35 సెంట్ల భూమి ఉందని, దీనిని డిస్టిబ్యూట్ రిజిస్టర్ నుంచి తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు.

కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఆర్.విజయరాజు, డీసీఓ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు కలెక్టరేట్‌లో 204 అర్జీలు

ఏలూరు(మెట్రో): ఏలూరు కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్‌ఎస్‌లో డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. గడువులోపు పరిష్కారం చూపాలని డీఆర్వో ఆదేశించారు. మొత్తంగా 204 అర్జీలు అందాయి.

అర్జీల్లో కొన్ని..

- నిడమర్రు మండలం బువ్వనపల్లికి చెందిన దామిశెట్టి పద్మ తన ఇంటి డూప్లికేట్ పట్టా కోసం వినతిపత్రం అందించారు.
- పెదపాడు మండలం వసంతవాడకి చెందిన యలమంచిలి వరలక్ష్మి పట్టాదారు పాస్‌బుక్ కోసం అర్జీ అందించారు.
- ద్వారకాతిరుమల మండలం తిరుమలంపాలెం వాసి మల్లిబోయిన శోభారాణి తన కుమారుడికి వినికిడి యంత్రం ఇప్పించాలని కోరారు.
- ఉంగుటూరు మండలం ఉప్పాకపాడు నివాసి మాకా వెంకట సూర్య సత్యనారాయణ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం అర్జీ అందజేశారు.

● రెండో రోజూ.. అవే పాట్లు

కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించిన రేషన్ షాపుల వద్ద నిత్యావసరాల పంపిణీ రెండో రోజూ సోమవారం కూడా కార్డుదారులకు అవస్థలను తెచ్చిపెట్టింది. చాలాచోట్ల సర్వర్ పనిచేయకపోవడంతో వృద్ధులు, మహిళలు డిపోల వద్ద పడిగాపులు పడ్డారు. ఇంటికే రేషన్ పంపిణీని నిలిపివేసి మళ్లీ మోత కష్టాలు తెచ్చారంటూ నిట్టూర్చారు. ఏలూరులోని పలు చౌక డిపోల వద్ద ప్రజల అవస్థల దృశ్యాలివి.

-సాక్షి ఫొటోగ్రాఫర్/ ఏలూరు



ఏలూరు గాంధీనగర్‌లో సర్వర్ పనిచేయకపోవడంతో..



కాస్త సాయం చేయమ్మా..



సరుకుల కోసం వెళుతూ..



మోత కష్టాలు మళ్లీ మొదలు



ఏలూరు ఆదివారపుపేటలో సర్వర్ పనిచేయకపోవడంతో..



దెందులూరు మండలంలో రేషన్ షాపు వద్ద..

క్లుప్తంగా

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో శశి విద్యార్థుల ప్రతిభ


ఎస్కే ఆజాం ఖాన్, ఆలిండియా 16వ ర్యాంక్

తాడేపల్లిగూడెం (టీటీసీ) : జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025లో శశి తాడేపల్లిగూడెం విద్యార్థులు ఆలిండియా ర్యాంక్‌లు సాధించినట్లు విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణు గోపాలకృష్ణ తెలిపారు. ఎస్కే ఆజాం ఖాన్ ఆలిండియా 16వ ర్యాంక్ సాధించినట్లు వెల్లడించారు. ఎ.ప్రసాద్ 4,111, పి.శ్రీలేఖ 4,915, పి.చరణ్ 6,058, కె.దేవిక 6,637, వి.హరిచరణ్ 12,259 ర్యాంక్‌లు వచ్చాయని చెప్పారు. విజయం సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను, అధ్యాపకులను చైర్మన్‌తో పాటు విద్యాసంస్థల వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, అకడమిక్ డైరక్టర్ క్రాంతి సుధలు అభినందించారు.

విద్యా శాఖ అధికారుల బాధ్యతల స్వీకరణ

ఏలూరు (టూటౌన్): ఏలూరు జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో నలుగురు అధికారులు సోమవారం విధుల్లో చేరారు. జిల్లా విద్యా శాఖ అసిస్టెంట్ డైరెక్టర్–2గా ఎస్. వెంకటప్పయ్య, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్‌గా ఏ.జయలక్ష్మి, పరీక్షల విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా వి.సుధాకర్, డీఈఓ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్‌గా కే.పావని బాధ్యతలు స్వీకరించారు.

కలిసిరాని వేసవి

- తాటిముంజెల వ్యాపారుల ఆవేదన
- అకాల వర్షాలు, చల్లబడ్డ వాతావరణంతో సాగని వ్యాపారం

గణపవరం: వేసవి అనగానే మనకు గుర్తుకొచ్చేవి తాటి ముంజెలు. మండే ఎండల్లో వేసవితాపం నుంచి తక్షణ ఉపశమనం కోసం తాటిముంజెలు ఇష్టపడని వారుండరు. వేసవిలో గ్రామాలు, పట్టణాల్లో సైకిళ్ల మీద తాటిముంజెల అమ్మకాలు చేస్తూ వందల మంది కనిపిస్తుంటారు. ప్రధాన రహదారులలో చెట్ల కింద తాటి గెలలు తెచ్చి అక్కడికక్కడే కోసి ముంజెలు అమ్ముతారు. వేసవిలో రోజుకు కనీసం రూ.1000 నుంచి రూ.3 వేల వరకూ ఆదాయం పొందుతారు. మెట్ట ప్రాంతాలైన తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, నల్లజర్ల, ద్వారకాతిరుమల తదితర మండలాలనుంచి తాటిముంజెలు తెస్తారు. ప్రతీ ఏటా వేసవిలో జోరుగా సాగే తాటి ముంజెల వ్యాపారం ఈ వేసవిలో అంతంత మాత్రంగానే ఉంది. కనీసం కూలి డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఈ వేసవి ఆరంభం నుంచి వర్షాలు, మబ్బులతో వాతావరణం పూర్తిగా చల్లబడటంతో ప్రజలు తాటి ముంజెల కొనుగోలుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. ఎండలు తీవ్రంగా ఉండే మే నెల రెండోవారం నుంచి వాతావరణం పూర్తిగా చల్లబడిపోయింది. రోహిణీ కార్తె ఎప్పుడు వచ్చిందో కూడా తెలియని విధంగా వాతావరణం చల్లబడిపోవడంతో తాటిముంజెల వ్యాపారం పూర్తిగా చతికిలబడింది. రోజూ మధ్యాహ్ననికే తాటి ముంజెలన్నీ అమ్ముకుని ఇళ్లకు వెళ్లేవారమని, ఈఏడాది రోజంతా అమ్మినా సగం ముంజెలు మిగిలిపోవడంతో వాటిని పారవేస్తున్నామని గగ్గోలు పెడుతున్నారు.

రోజుకు రూ.800 నుంచి రూ.900 ఖర్చు

తాటిముంజెల కోసం ఒక్కో చెట్టు ఎక్కి గెలలు నరకడానికి రూ.100 చొప్పున ఖర్చు చేస్తారు. రోజుకు నాలుగైదు చెట్ల నుంచి గెలలు సేకరిస్తారు. కాయల నుంచి ముంజెలు తీయడానికి మరో రూ.200 ఖర్చవుతుంది. గ్రామాలకు తీసుకెళ్లడానికి పెట్రోలుకు రూ.100, టిఫిన్, టీ, భోజనం ఖర్చు మరో రూ.100 కలిపి మొత్తం రూ.800 నుంచి రూ.900 వరకూ అవుతుంది. తెచ్చిన ముంజెలు మొత్తం అమ్ముడు పోతే రూ. 2 వేల నుంచి రూ.2500 వరకు వస్తుంది. ఖర్చులు పోను రోజుకు రూ.12 వందల నుంచి రూ.15 వందల వరకూ మిగులుతుంది. ప్రస్తుత వేసవిలో రోజంతా అమ్మినా రూ.1000 నుంచి రూ.15 వందలు రావడమే గగనంగా ఉందని చిరు వ్యాపారులు వాపోతున్నారు.



కొనుగోలుదారులు రాక ఖాళీగా ఉన్న ముంజెల వ్యాపారులు

ఈ సీజన్ అంతా నష్టమే



పదేళ్లుగా తాటిముంజెల వ్యాపారం చేస్తున్నాను. మా గ్రామం నుంచి సుమారు 20 మంది ఈ వ్యాపారం చేస్తుంటారు. ఈ వేసవిలో ఎదుర్కొన్నంత గడ్డు పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. ప్రతీ వేసవిలో రోజుకు కనీసం రూ.1500పైగా మిగిలేది. సీజన్ మొత్తం అన్ని ఖర్చులు పోను రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకూ ఆదాయం పొందేవారం. ప్రస్తుతం రోజుకు రూ.1000 అమ్మడమే గగనంగా ఉంది.

చదలవాడ నాగరాజు, తాటిముంజెల వ్యాపారి, నీలాద్రిపురం, ఉంగుటూరు మండలం

మెట్ట రైతులను ఆదుకోవాలి

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు


జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు

జంగారెడ్డిగూడెం : గత 6 నెలలుగా సరైన గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి జెట్టి గురునాథరావు అన్నారు. సోమవారం జంగారెడ్డిగూడెంలో ఆయన మాట్లాడుతూ పామాయిల్, పొగాకు, కోకో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. పామాయిల్ మార్కెట్‌లో రూ.20,000 ధర పలుకుతుంటే కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం 26 శాతం నుంచి ఒక్కసారిగా 10 శాతం తగ్గించడం వల్ల ధర తగ్గే పరిస్థితులు కనబడుతున్నాయి. దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతారని, పామాయిల్ ధరలు రూ.15 వేలకు పడిపోయే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. పొగాకు రైతులకు సరైన గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని, వెంటనే పొగాకు రైతులకు గిట్టుబాటు ధర అందించాలని కోరారు. కోకో అంతర్జాతీయ మార్కెట్లో రూ.800 పైగా ఉంటే రాష్ట్రంలో కేవలం కేజీ రూ.400కు మాత్రమే కొంటున్నారని, రైతులను పూర్తిగా నష్టాల పాలు చేస్తున్నారని విమర్శించారు. వెంటనే రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని.. అవసరమైతే ఈ ప్రాంతం తీసుకొచ్చి రైతుల దుస్థితిని వివరిస్తామని చెప్పారు. రైతులు అధైర్య పడవద్దని గిట్టుబాటు ధర కోసం కలిసికట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొద్దామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీనివాసరావు, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, మళ్లిడి బాబి, కొయ్యే లీలాధర్ రెడ్డి, ఇర్ల శ్రీనివాస్ రెడ్డి, అట్లూరి రామరాజు, సీతంపేట మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ ఇంటికే అందించాలి

ఏలూరు (టూటౌన్) : రేషన్ సరుకులు వద్దనుకుంటే నగదు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, అన్ని నిత్యావసర సరుకులు నేరుగా పేదల ఇళ్ల వద్దకే పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున పార్టీ జిల్లా కార్యదర్శి సోమవారం ప్రకటన విడుదల చేశారు. రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారనే పేరుతో దొడ్డిదారిన నగదు బదిలీ పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకించారు. నగదు బదిలీ ప్రవేశపెట్టడమంటే ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రజల నుంచి దూరం చేయడమేనని అన్నారు. మార్కెట్లో బియ్యం ధరలు పెరిగినా ప్రభుత్వం ఇచ్చే నగదు మాత్రం పెరగదని, అంతిమంగా పేద ప్రజలు నష్టపోతారని తెలిపారు. ఇతర రాష్ట్రాలకు వెళ్ళినవారికి 2, 3 నెలలకొకసారి తీసుకునే వెసులుబాటు కల్పించాలి తప్ప ప్రజా పంపిణీ వ్యవస్థను కుదించే ప్రయత్నాలు చేయడం మంచిదికాదన్నారు. రేషన్ సరుకులు నేరుగా ఇళ్ల వద్దకే చేరేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. సీపీఎం జిల్లా శాఖా కార్యదర్శుల విస్తృత సమావేశం జూన్ 3న జంగారెడ్డిగూడెంలో రోటరీ క్లబ్ హాలులో జరుగుతుందని పార్టీ కార్యదర్శి ఎ.రవి తెలిపారు.

WANTED TEACHERS
Join Our Team : Sri Kakatiya Merit School offers a platform for smart education with commitment. We look forward to welcoming dedicated educators to our team !
WALK-IN-INTERVIEW
with your credentials at 10 am (30/5/2025 - 5/6/2025)
- High School Teachers : Telugu, Hindi, English, Maths, Science
- Primary School Teachers : English, Maths, EVS,
- KINDERGARTEN : Trained Teachers
- WARDENS : Male / Female
Salary Commensurate with Experience and Commitment
WhatsApp your biodata to 9948399893
SRI KAKATIYA Merit School
J.P. Road, BHIMAVARAM-2 ☎ 83286 97422, 99483 99892

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రైల్వే స్టేషన్ రోడ్ బ్రాంచ్ (05501)
తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా, ఫోన్ నెం. : 08818 - 221438

అమ్మకం గురించి ఋణగ్రహీతలకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

[illegible]

శ్రీమతి నందమూరి కరుణ శ్రీదేవి, భర్త : నందమూరి శ్రీనివాసరావు, ... నల్లజర్ల–534112, పశ్చిమ గోదావరి జిల్లా. ... శ్రీ నందమూరి శ్రీనివాసరావు, తండ్రి: శ్రీ నందమూరి రాఘవేంద్ర రావు, ... నల్లజర్ల–534112, పశ్చిమ గోదావరి జిల్లా.

[illegible]

... 534101, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ ... 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం తేది. 13.04.2023 న డిమాండ్ నోటీసును జారీ చేసింది ... 2002 లోని రూల్ 6 / 8 తో ... సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూరిటీ తేది. 21.09.2023 న స్వాధీనం చేసుకున్నారు.

[illegible]

సెక్యూర్డ్ ఆస్తి వివరములు

ఐటమ్ ఎ : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ... నల్లజర్ల గ్రామం, ఆర్.యస్.నెం.300 లోని ప్లాటు నెం.41 నందు ఎ.2.96 సెంట్లులో ప్లాటు నెం.41 యొక్క ... 1710 చ.గ.లలో మొత్తం స్థలము 950 చ.గ.లు (ప్లాటు నెం.41 & 42) ... [illegible]

ఐటమ్ నెం.ఎ : (డాక్యుమెంట్ ప్రకారం) హద్దులు: తూర్పు : ... 113" స్థలము, పడమర : ... 115" స్థలము ఉత్తరం : ... 76", దక్షిణం: ... 76".

ఐటమ్ బి : ఆంధ్రప్రదేశ్, తూర్పు గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం ... నల్లజర్ల గ్రామం, ఆర్.యస్.నెం.300 లోని ప్లాటు నెం.41 నాగల మొత్తం 950 చ.గ.లు ... డీ.నెం.3-23, ... 26 చ.గ.లు ... ఫ్లాట్ నెం. 307.

ఐటమ్ నెం.బి హద్దులు: తూర్పు: ..., పడమర: ఫ్లాటు నెం.303, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

తేది : 29.05.2025
ప్రదేశం : తాడేపల్లిగూడెం
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సమస్యకు పరిష్కారం

సాక్షి స్పందన


ట్రాన్స్‌ఫార్మర్‌లో లోడ్ సమస్యలు పరిశీలిస్తున్న లైన్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది

తాడేపల్లిగూడెం (టీటీసీ): పాతూరులోని ట్రాన్స్‌ఫార్మర్‌లో తలెత్తిన సమస్యలను విద్యుత్ సిబ్బంది సరి చేశారు. 'ట్రాన్స్‌ఫార్మర్‌లో సాంకేతిక సమస్యలు' శీర్షిక సాక్షి పత్రికలో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ పెరగడంతో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు విద్యుత్ లేక స్థానికులు ఇబ్బందులు పడ్డారు. గుర్తించిన విద్యుత్ అధికారులు, సిబ్బంది ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించి మూడు ఫేజ్ పవర్ సిస్టమ్‌లో ఒక ఫేజ్‌లో అత్యధిక సర్వీసులు ఉన్నట్లు గుర్తించారు. వాటిని సమానంగా సర్దుబాటు చేశారు. అధిక లోడ్‌ను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను తప్పక మార్పు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో రూ.10 వేల జరిమానా

ఆకివీడు : డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వ్యక్తికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సోమవారం తీర్పు ఇచ్చినట్లు ఎస్ఐ హనుమంతు నాగరాజు చెప్పారు. అలాగే దుబాయ్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని రూ.4.60 లక్షలు తీసుకుని మోసగించిన కాట్రేనికోన మండలం పెనుమాలకు చెందిన రాంబాబుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని మందపాడు గ్రామానికి చెందిన గండికోట వెంకటేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. స్థానిక ఏటీఎంలో డబ్బు డ్రా చేసేందుకు వెళ్లిన విశ్రాంతి ఉద్యోగి పాపోలు శశిధర్ తిలక్ ఏటీఎం కార్డును దొంగిలించి రూ.48 వేలు డ్రా చేసిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

జంగారెడ్డిగూడెం: రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు. వేలేరుపాడు మండలం మేడేపల్లి గ్రామానికి చెందిన కట్టం కన్నారావు (23) గత నెల 27న బైక్‌పై వెళ్తుండగా.. మండలంలోని వేగవరం కాలనీ వద్దకు వచ్చేసరికి ఎదురుగా ఉన్న లారీ సడన్ బ్రేక్ వేయడంతో లారీ ఢీకొన్నాడు. కన్నారావు తలకు గాయం కాగా.. మెరుగైన వైద్యం కోసం కాకినాడ ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతిచెందాడు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు.

ముగ్గురు దేవస్థానం ఉద్యోగులకు పదోన్నతులు

ద్వారకాతిరుమల: శ్రీవారి దేవస్థానంలో పనిచేసే ముగ్గురు ఉద్యోగులకు సోమవారం పదోన్నతులు లభించాయి. ఇప్పటి వరకు ఆలయ సూపరింటిండెంట్‌గా పనిచేసిన రమణరాజు ఏఈఓగా, సీనియర్ అసిస్టెంట్ ఎంఎస్‌వీ రాధిక సూపరింటిండెంట్‌గా, జూనియర్ అసిస్టెంట్ దాసరి నవీన్ కృష్ణ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతులు పొందారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం తగదు

ఏలూరు (టూటౌన్): చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా 66,363 మంది విద్యార్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్నారని, అందులో ఇప్పటికే 11,000 మంది విద్యార్థులకు పైగా ఉత్తీర్ణులు అయ్యారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు జీవన్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల చాలామంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీలో సీట్లు కూడా కోల్పోయారని.. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పది ఫలితాలు ఎన్నడు లేని విధంగా పరీక్ష పూర్తయిన 22 రోజులకే విడుదల చేశామని గొప్పలు చెప్పుకున్నారని అన్నారు. ప్రచారం ఆర్భాటంలో ఉన్న శ్రద్ధ విద్యార్థులకు సరైన ఫలితాలు ఇవ్వడంలో విఫలం చెందారని ఆరోపించారు. ఫలితాల్లో విద్యార్థులు ఫెయిల్ కాలేదని, కూటమి ప్రభుత్వం మాత్రమే ఫెయిల్యూర్ పాలన అందిస్తోందన్నారు.

కోడిపందేలపై దాడి

చాట్రాయి: మండలంలోని కోటపాడులో కోడిపందేలపై దాడి చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. కోటపాడులో పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో దాడి చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకోవడంతో పాటు.. కోడిపుంజు, రెండు కోడి కత్తులు, 5 బైక్‌లు, రూ.3,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఆత్మహత్యాయత్నం ఘటనలో మరొకరి మృతి

జంగారెడ్డిగూడెం: కుటుంబం ఆత్మహత్యాయత్నం ఘటనలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. మే 29న అప్పులు, ఆర్థిక ఇబ్బందులతో జంగారెడ్డిగూడెంకు చెందిన మంగిన సత్యదుర్గ చంద్రరావు, భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మెరుగైన వైద్యం కోసం నలుగురిని గుంటూరు ఆసుపత్రికి తరలించగా, 30న చంద్రం చికిత్స పొందుతూ మృతిచెందారు. సోమవారం రాత్రి భార్య కృష్ణజ్యోతి (35) మృతిచెందినట్లు తెలిపారు. ఇద్దరు పిల్లలు దుర్గాచరణ్, కోమలి చికిత్స పొందుతున్నారు.

దాడి ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు

ఉండి: వృద్ధ దంపతులపై దాడి ఘటనలో ఆరుగురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉండి మండలం పాములపర్రు శివారు కొండగూడెం ప్రాంతానికి చెందిన బొండాడ నాగమణి, ఆమె భర్త నర్సింహంపై ఇంటిపక్కనే ఉంటున్న కలవపల్లి సాయితో పాటు మరో ఐదుగురు గత నెల 30న ఉదయం 8 గంటలకు దాడి చేశారు. దాడిలో గాయపడిన నాగమణి భీమవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్సై ఎండీ నసీరుల్లా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు


సమావేశంలో మాట్లాడుతున్న సంతోష్ కుమార్, ఆర్.మణి సింగ్ తదితరులు

ఏలూరు (టూటౌన్): రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను అమలు చేయాల్సిన అధికారులు, ప్రజా ప్రతినిధులు వాటిని కాలరాస్తున్నారని, రక్షించాల్సిన వారే వాటిని భక్షించే పరిస్థితి నెలకొందని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్, ఏఐఆర్‌డీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మణి సింగ్ అన్నారు. స్థానిక లేడీస్ క్లబ్‌లో ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అంశంపై సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు మానవ హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ముఖ్యంగా దళితులపై అరాచకాలకు పాల్పడుతూ వారి పట్ల వివక్షతను కొనసాగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో రెవెన్యూ,పోలీస్ వ్యవస్థలు వైఫల్యం చెందాయని.. పిఠాపురం నియోజకవర్గం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో దళితులపై జరిగిన దాడులే నిదర్శనమన్నారు. సమావేశంలో అటవీ శాఖ మాజీ డైరెక్టర్ పల్లెం ప్రసాద్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ కుమార్, డాక్టర్ నిట్టా ప్రసాద్, దాసరి రమేష్, దోమతోటి అబ్రహాం, సింగవరపు జ్యోతి, విజయ కుమారి, మాముడూరు మహంకాళి, నూకపెయ్యి కార్తీక్, లాయర్ రాజశేఖర్, కనికెళ్ళ రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ కేసు నమోదు

ఏలూరు టౌన్: పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిపై కక్ష గట్టిన మరో ఉపాధ్యాయిని అసత్య ప్రచారాలు చేస్తూ వేధింపులకు గురిచేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ వేధిస్తుండడంతో.. తనకు న్యాయం చేయాలంటూ హెచ్ఎం ఎస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు దర్యాప్తు చేసి నిందితురాలిని గుర్తించి అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామవరపుకోట మండలం ఆడమిల్లి జెడ్పీ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సెలవులు ఇవ్వకపోవడం, పాఠశాల సమయంలో సెల్‌ఫోన్ వాడొద్దని అదే పాఠశాలలో పనిచేస్తున్న హిందీ టీచర్ శ్రీవల్లిని హెచ్చరించారు. దీంతో కక్ష పెంచుకున్న టీచర్.. తన పనిమనిషి పేరిట బాధితురాలి బంధువులు, కుటుంబ సభ్యులు, పాఠశాలలో పనిచేస్తున్న మిగిలిన ఉపాధ్యాయులకు మెసేజ్‌లు పెట్టేవారు. అసభ్యంగా మెసెజ్‌లు పెట్టడంతో.. బాధితురాలు ఏలూరు సైబర్ క్రైం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు కేసును మహిళా పోలీసు స్టేషన్‌కు బదలాయించారు. అపరిచిత వ్యక్తి ఎవరు అని తెలుసుకునేందుకు పాఠశాలకు వెళ్లి అనేక కోణాల్లో విచారణ చేశారు. చివరకు హిందీ టీచరే ఈ నేరానికి పాల్పడినట్లు తెలుసుకుని ఆమెపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. దీంతో పాటు సంబంధిత టీచర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డీఈవోకు లెటర్ పంపించినట్లు సీఐ సుబ్బారావు తెలిపారు. ఆమెకు కొంతమంది సహకరించినట్లు తెలిసిందని వారిపై కూడా చర్యలు తీసుకుంటామన్నారు.

కుక్కలను చంపిన ఘటనలో ఇద్దరిపై కేసు

ఏలూరు టౌన్: ఏలూరు శనివారపుపేట చింతమనేని కాలనీ ప్రాంతంలో కోళ్ల ఫాంలోకి కుక్కలు వెళ్ళి దాడిచేసి తింటున్నాయనే నెపంతో ఇద్దరు వ్యక్తులను తీసుకొచ్చి 9 కుక్కలను చంపిన సంఘటనపై త్రీటౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. కాకినాడకు చెందిన సూరాబత్తుల గోపాలరావు ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేశారు. ఈ నెల 27 సాయంత్రం 4.30 గంటలకు శనివారపుపేట ఏటిగట్టు శివారు ప్రాంతంలో ఇద్దరు వ్యక్తులు మోటారు సైకిల్‌పై వచ్చి తుపాకీతో ఆ ప్రాంతంలో ఉన్న 9 కుక్కలను చంపి వెళ్ళిపోయారు. ఈ సంఘటనపై పత్రికల్లో వచ్చిన కథనాలతో పోలీస్ అధికారులు స్పందించారు. జంతు సంరక్షణ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఫిర్యాదుతో ఏలూరు త్రీ టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఒకటి, రెండు రోజుల్లో కేసుకు నిందితులను అరెస్టు చేస్తామన్నారు.

జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక

ఏలూరు రూరల్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి, మూలపాడు, గుంటూరులో అంతర జిల్లాల మహిళలు, పురుషుల క్రికెట్ పోటీలు జరగనున్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా త్రిసభ్య కమిటీ సభ్యులు ఆర్ఎస్ఆర్ మూర్తి, ఈ అశోక్ కుమార్, షాకీర్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు.

అండర్–15 బాలికల జట్టు

ఈ నెల 9 నుంచి 12 వరకూ మంగళగిరిలో అండర్–15 బాలికల పోటీలు జరగున్నాయని తెలిపారు. జట్టులో పి.రిషిక కృష్ణన్(కెప్టెన్), జి.తాస్యశ్రీ (వైస్ కెప్టెన్), ఏ రత్నగ్రేసీ, ఎం.శ్రీలలిత శివమాధురి, జి.నిత్యశ్రీ, ఎం.సంజన, డి.కేశవ వర్ధని, టి.యశశ్రీ, బి.దీపిక, సీహెచ్ ప్రియ, ఎం.సౌజన్య, ఎన్.గీతామౌనిక, డీఎస్‌వి చాందని, ఎం.హేమలత దేవి, ఎం.తేజశ్రీ

అండర్–19 బాలికల జట్టు

ఈ నెల 14 నుంచి 17 వరకూ మంగళగిరిలో జరగనున్నాయి. జట్టుకు పి.రిషికకృష్ణన్(కెప్టెన్), ఓ.సహితశ్రీ(వైస్ కెప్టెన్), కెవైఎం మల్లి, టి.భావ్యశ్రీ, జీకే స్పందన, ఎం.షరోన్, జి.తాస్యశ్రీ, టి.మదుశాలిని, ఈజెవై సాయిజ్యోత్స్న, టి.అనూష, కె.పూజ, జె.మీనా, టి.చిన్నబుజ్జి, ఎం.మోక్షిత, కె.లీలాసాయిప్రసన్న, కెవైఎం వల్లి

అండర్–19 పురుషుల జట్టు

ఈ నెల 10 నుంచి 13 వరకూ గుంటూరులో పోటీలు జరగనున్నాయి. జట్టులో కె.ప్రణీత్ పవన్(కెప్టెన్), వీఎంవీఎస్ రక్షణన్(వైస్ కెప్టెన్), పి.దీక్షిత్ బాబు(వికెట్ కీపర్), సీహెచ్.వినయ్, ఓ.రణదీప్, సీహెచ్.వైభవ్ రాజ్, ఆర్.చంద్ర ఆషిక్, రేవంత్‌వర్మ, పొన్నస్ నారాయణ, టి.లలిత పవన్, జె.సాయిరామ్, జె.శేయర్, పి.తేజ, కె.సాయికీర్తన్, మణిశంకర్.

శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము
ద్వారకాతిరుమల ... ఏలూరు జిల్లా-534426. ఫోన్: 08829 - 271427, సెల్:+91 9948693999
Website: www.dwarakatirumala.org, e-mail: eodew-eodtiru-ap
NIT No.EE/02/2025-26, Dt. 01/06/2025
1) కొండపైన గల ... ఫేజ్-2 ... Protection wall మరియు Interlocking Pavers Flooring పనులు చేయుటకు రూ.26,70,403/-, 2) కొండపైన గల ... ఫేజ్-2 ... Protection wall మరియు Interlocking Pavers Flooring పనులు చేయుటకు రూ.31,73,058/-, 3) ... రూ.17,96,087/-, 4) శ్రీ స్వామి వారి దేవస్థానము ... (Maintenance Works) చేయుటకు రూ.32,35,367/- ..., 5) Fire Safety Materials 2025-26 ..., 6) Pesticides, Fertilizers & Gardenning Tools 2025-26 ... [illegible] ... 10-06-2025, సా. 04-00 గంటల వరకు, ... 17-06-2025, సా. 04-00 గంటల వరకు. For Further details please visit e-procurement market place at www.apeprocurement.gov.in.
శ్రీ యస్.వి. సుధాకరరావు
అధ్యక్షులు మరియు ధర్మకర్తల మండలి
సం/- యన్.వి.యస్.యన్. మూర్తి
కార్యనిర్వహణాధికారి

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2631]

Wanted

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు, ఆయా, నర్సులు, వంట వారు,RMP&డాక్టర్స్ కావలెను.జీ: 15 వేలు -40వేలు,ఫ్రీరూం+భోజనం.Hyd.7995365999 [HA-15907]

■ సాయిరామ్ హోంకేర్. Hydలో బేబి కేర్, పేషెంట్ కేర్, ముసలివారిని చూసుకొనుటకు ఆయాలు/నర్సులు ఇంటిపని/వంటపనికి మనుషులు (ఆడ/మగ) కావలెను. జీ: 18 వేలు. 9949094607, 9908454607 [SCA25004276]

■ WANTED Lady Teachers to teach primary classes sub: All subjects & mother teachers. Q: D.Ed, B.Ed, P.G, Degree Variant primary school, R.R.Pet, Eluru Ph: 9705912338 [SCA-25004319]

■ RK ఇంజనీరింగ్ కాలేజీలో పనిచేయుటకు వంట మాస్టర్స్, టిఫెన్ మాస్టర్స్, వార్డెన్స్, స్కావెంజర్స్ (బాత్ రూమ్స్ క్లీన్ చేయుటకు) వెంటనే కావలెను. సంప్ర: కేతనకొండ గ్రామం, ఇబ్రహీంపట్నం మండలం, విజయవాడ. సెల్: 97014 73399 [G-44]

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్
ఏలూరు బ్రాంచి, ఏలూరు. ఫోన్ : 08812-248499

(నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ చేయడమైనది)

స్థిరాస్తి అమ్మకం కొరకు ముందస్తు అమ్మకపు ప్రకటన

టు : 1) బలే రేణుకా స్వాతి, D/o. బి. నరసరాజు, డోర్ నెం. 28-1-74, శాంతినగర్, 6వ లైన్, ఏలూరు, ఏలూరు జిల్లా-534 007, 2) బలే ప్రీతి భువనేశ్వరి, D/o. బి. నరసరాజు, డోర్ నెం. 28-1-74, శాంతినగర్, 6వ లైన్, ఏలూరు, ఏలూరు జిల్లా-534 007, 3) శ్రీ బలే నరసరాజు, S/o. బ్రహ్మారావు, డోర్ నెం. 28-1-74, శాంతినగర్, 6వ లైన్, ఏలూరు,ఏలూరు జిల్లా-534 007, 4) శ్రీమతి బలే భాగ్యలక్ష్మి, W/o. బి. నరసరాజు, డోర్ నెం. 28-1-74, శాంతినగర్, 6వ లైన్, ఏలూరు, ఏలూరు జిల్లా-534 007,

సబ్జెక్ట్ : నోటీస్ అండర్ రూల్ 8(6) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, SARFAESI చట్టం 2002 క్రింద జారీ చేయడమైనది
ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఏలూరు బ్రాంచి, ఏలూరు నందు లోన్ నెం. MORL/1737

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002, రూల్ 3 క్రింద బ్యాంక్ అధీకృత అధికారి డిమాండ్ నోటీసులను తే 22-11-2021 న రూ. 20,96,574/- (అక్షరములా ఇరవై లక్షల తొంభై ఆరు వేల ఐదు వందల డెబ్బయి నాలుగు రూపాయలు మాత్రమే) తేది 31-10-2021 నాటికి చక్రీలా వడ్డీ మరియు ఇతర ఖర్చులతో చెల్లించవలసినదిగా వారికి నోటీసులు ఇచ్చియున్నారు మరియు సెక్షన్ 13(4) క్రింద సదరు తనఖా స్థిరాస్తిని తేది 18-04-2022 న స్వాధీన నోటీసును జారీ చేయడమైనది.

SARFAESI యాక్ట్ రూల్ 8(6) క్రింద ఈ నోటీసు ద్వారా బ్యాంకుకు చెల్లించవలసిన ఋణ బాకీ మొత్తం రూ. 21,55,095/- (అక్షరములా ఇరవై ఒక్క లక్షల యాభై అయిదు వేల తొంభై అయిదు రూపాయలు మాత్రమే) తేది 30-04-2025 నాటికి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో కలిపి ఈ నోటీసు ప్రకటించిన 30 రోజులలోగా చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలను కోరడమైనది. ఋణగ్రహీతలు బకాయి చెల్లించుటలో విఫలమైనచో తనఖా పెట్టిన బ్యాంకు వివరించిన దిగువ తెలిపిన ఆస్తిని ఈ నోటీసు అందిన 30 రోజుల తరువాత వేలం ద్వారా అమ్మకం జరుపబడును.

ఋణగ్రహీతలు బాకీ మొత్తం చెల్లించుటలో విఫలమైనచో అమ్మకపు నోటీసు / ఈ-ఆక్షన్/ టెండర్ ద్వారా వేలం, రిజర్వు ధర మొదలగు వివరములు తెలియజేయుచూ ప్రత్యేకంగా ప్రకటన ద్వారా తెలియజేయబడును.

షెడ్యూల్ స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : టి.ఎస్. నెం. 80/33, 90/PT, 80, 90 గా గల ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా, ఏలూరు, WP వార్డు, 7వ రోడ్డు, శాంతినగర్‌లో డోర్ నెం. 28-4-64 దగ్గరగా గల ఎ.సి.సి. షీట్ ఇల్లు ఉన్నటువంటి ఆస్తి
హద్దులు : తూర్పు : 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : దాసరి సూరి గారి బిల్డింగ్ గోడ, పడమర : ముప్పాల నారాయణ గారి బిల్డింగ్ గోడ, ఉత్తరం : బి-షెడ్యూల్ ఆస్తి.
విస్తీర్ణం : 119.36 చ॥గజములు

షెడ్యూల్-బి : టి.ఎస్. నెం. 80/33, 90/PT, 80, 90 గా గల ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా, ఏలూరు, WP వార్డు, 7వ రోడ్డు, శాంతినగర్‌లో డోర్ నెం. 28-4-64 దగ్గరగా గల ఎ.సి.సి. షీట్ ఇల్లు ఉన్నటువంటి ఆస్తి
హద్దులు : తూర్పు : 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : ఎ-షెడ్యూల్ ఆస్తి, పడమర : ముప్పాల నారాయణ గారి బిల్డింగ్ గోడ, ఉత్తరం : 5 అడుగుల వెడల్పు రోడ్డు
విస్తీర్ణం : 118.75 చ॥గజములు

మొత్తం విస్తీర్ణం : 119.36 చ॥ గజములు + 118.75 చ॥ గజములు = 238.11 చ॥ గజములు

తేది : 02-06-2025, ఏలూరు
అధీకృత అధికారి, ఏలూరు బ్రాంచి